స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాలకు ఎంపికలు

మడికొండ, జూన్ 21 : స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశం కోసం కడిపికొండలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాజీపేట ఎంఈవో రామకిషన్ రాజు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు శనివారం ఉదయం 11 గంటలకు స్కూల్‌కు రావాలని కోరారు. 8 నుంచి 9 సంవత్సరాల్లోపు ఉండి 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, స్టడీ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

వృత్తి శిక్షణ కోర్సుల్లో దరఖాస్తుల ఆహ్వానం

మడికొండ, జూన్ 21 : మడికొండలోని సేవాభారతి, గోద్రెజ్ సంయుక్తంగా సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ పేరిట చేపడుతున్న వృత్తి శిక్షణ కోర్సుల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకుడు రాసమల్ల మహేశ్ తెలిపారు. ఎయిర్ కండిషనర్, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్ తదితర గృహోపకరణ వస్తువుల రిపేరింగ్ నేర్పిస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం గోద్రెజ్, ఎల్జీ, ఐఎఫ్‌బీ, రిలియన్స్ వంటి కంపెనీల్లో ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు వివరాలకు 9059907740 లో సంప్రదించాలని కోరారు.

కొత్తకొండలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక పూజలు

ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న బండి సంజయ్

భీమదేవరపల్లి, జూన్ 21 : కోరిన కోర్కెలు తీర్చే కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్ది రెడ్డితో కలిసి ఆలయ ప్రదక్షిణ చేసి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కాశీ విశ్వేశ్వరస్వామి, భద్రకాళీ, వీరభద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, బీజేపీ నాయకులు రావు పద్మ, జన్నపు రెడ్డి సురేందర్‌రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, జయశ్రీ, గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బండ్ ప్లాంటేషన్ పనులు ప్రారంభించాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, జూన్ 21 : చెరువు కట్టలపై మొక్కలు నాటే పనులను వెంటనే ప్రారంభించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉద్యాన విభాగం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె క్రిస్టియన్ కాలనీ నర్సరీ, కట్టమల్లన్న చెరువు, ముసలమ్మ కుంట ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సరీలోని పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హరితహారంలో నాటేందుకు మొక్కలు సిద్ధంగా ఉండాలన్నారు. చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా చెరువు కట్టలపై మొక్కలు పెంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేశ్, అసిస్టెంట్ హార్టికల్చర్ అధికారి ప్రిన్సి పాల్గొన్నారు.

జీఐఎస్ అమలు అవకాశాలు పరిశీలించాలి

జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(జీఐఎస్) అమలు అవకాశాలను పరిశీలించాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. బల్దియా కార్యాలయంలో జియో విస్టా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. జీఐఎస్ నిర్వహణ తీరును ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. సిటీ ప్లానర్ వెంకన్న, ఐటీ మేనేజర్ రమేశ్, శ్రీనివాస్‌తో పాటు సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అలోక్ శర్మ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

'నీట్ అవకతవకలపై ప్రధాని స్పందించాలి'

నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

హనుమకొండ, జూన్ : నీట్‌లో జరిగిన అవకతవకలపై ప్రధాని మోదీ స్పందించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలతో దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని, ప్రశ్నపత్రాన్ని రూ. 30 నుంచి రూ.50 లక్షలకు అమ్ముకున్నటు విచారణలో వెలుగు చూసినా ప్రధాని నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హర్యానా, బీహార్, గుజరాత్ రాష్ట్రాలు కేంద్రంగా జరిగిన అక్రమాలపై విద్యార్థులకు క్షమాపణ చెప్పాలన్నారు. నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్, ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేశ్, ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మొలుగూరి అశోక్, సతీశ్, కరుణాకర్, సముద్రాల అనిల్ పాల్గొన్నారు.

'కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి'

నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

హనుమకొండ చౌరస్తా : నీట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ విఫలమైందని కేయూ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్ అన్నారు. కేయూ పరిపాలనా విభాగం ఎదుట యూనివర్సిటీ పీడీఎఫ్ బాధ్యుడు పాలమాకుల కొమురయ్య, పరిశోధక విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఉషన్‌నాయక్‌తో కలిసి రాజేందర్ నిరసన తెలిపారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేవేందర్, హంస, అధ్యక్షుడు గుండు సురేశ్, ప్రభాకర్, తిరుపతి, రమేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

ప్రధాని దిష్టిబొమ్మ దహనం

హనుమకొండ చౌరస్తా : నీట్‌లో జరిగిన అవకతవకలపై ప్రధాని మోదీ స్పందించాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ కేయూ కార్యదర్శి మర్రి మహేశ్, నాయకులు నర్సింహ, సూర్య, శివ, సందీప్, తరుణ్, శేఖర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, నాయకులు


ఏకశిలా పార్కులో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జయశంకర్ దత్తపుత్రుడు బ్రహ్మం కుటుంబసభ్యులు

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత జయశంకర్

- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పోరాడుదాం
- సార్ చూపిన బాటలో పయనిద్దాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- జిల్లా వ్యాప్తంగా జయశంకర్ సార్ వర్ధంతి

హనుమకొండ, జూన్ 21 : తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ 13వ వర్ధంతి సందర్భంగా బాలసముద్రంలోని పార్టీ ఆఫీసులో సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జయశంకర్ స్మృతివనం(ఏకశిల పార్కు)లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో దిక్సూచిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నారు. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. కోట్లాది మందిని స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కార్యోన్ముఖులను చేసిన వ్యక్తి జయశంకర్ అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారథి అని, ఆయన చూపిన బాటలో పయనిద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, నాయకులు పెరుకారి శ్రీధర్‌రావు, జానకీరాములు, మాడిశెట్టి వరుణ్‌కుమార్, నయూమొద్దీన్ పాల్గొన్నారు.

తుది శ్వాస వరకూ సార్ పోరాటం : ఎమ్మెల్యే నాయిని

ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తన తుది శ్వాస వరకూ తెలంగాణ కోసం పరితపించారని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా బాలసముద్రంలోని ఏకశిల పార్కులో సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు ప్రజలను జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకటరాజ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, మాధవీరెడ్డి, చీకటి ఆనంద్, నలుబోల సతీశ్, డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేశ్, పాలడుగుల ఆంజనేయులు, అన్కేశ్వరపు సురేందర్, గుంటి స్వప్న, సింగారపు రవి ప్రసాద్, తాళ్లపల్లి మేరీ, కోడిపాక గణేశ్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా..

భీమదేవరపల్లి/ఆత్మకూరు/హనుమకొండ చౌరస్తా/హనుమకొండ/ధర్మసాగర్ : తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ 13 వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారుజ భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ వంగ రవి, మాజీ జడ్పీటీసీ అశోక్‌ముఖర్జీ, ఎంపీటీసీలు అప్పని పద్మ, మండల సురేందర్, నాయకులు తూముల సదానందం, శనిగరం సదానందం, కొదురుపాక సాధన్, ఎదులాపురం తిరుపతి, మాడుగుల అశోక్, అప్పని భిక్షపతి, అంబాల చక్రపాణి, తాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలోని జయశంకర్ స్వగ్రామమైన అక్కంపేటలో సార్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ కమలాపురం రమేశ్, జడ్పీటీసీ కక్కెర్ల రాధికారాజు, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మాజీ సర్పంచ్ మాదాసి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పరికిరాల వాసు, ముద్దం కృష్ణంరాజు, చంద్రపాల్, రేవూరి జయపాల్‌రెడ్డి, పెండ్లి రమేశ్ పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 5వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో జయశంకర్ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మొట్ల మనోహర్, కుమార్‌రెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేశ్, నరేందర్, రజాక్, వంశీ పాల్గొనారు. తెలంగాణ సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య అన్నారు. ధర్మసాగర్‌లో కొవ్వొత్తులతో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. లాల్, మాధవరెడ్డి, సుదర్శన్, సుధాకర్, ప్రతాప్, దయాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : ముల్కనూరులో జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జడ్పీటీసీ వంగ రవి

ఆత్మకూరు : అక్కంపేటలో విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న నాయకులు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాజీపేట, జూన్ 21 : కాజీపేటలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలై, దవాఖానలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం జరిగింది. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి కథనం ప్రకారం.. హనుమకొండ రాంనగర్‌కు చెందిన ఎండీ నసీర్(47) మార్బుల్ టైల్స్ పని చేస్తుండేవాడు. నజీర్ ఈ నెల 17న కాజీపేట నుంచి ఫాతిమానగర్‌కు బైక్‌పై వెళ్తున్న క్రమంలో వంద ఫీట్ల రోడ్డులో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. దీంతో నసీర్‌కు తీవ్రగాయాలు కాగా, స్థానికులు అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. నసీర్ భార్య అంజుమ్ ఫిర్యాదు మేరకు ఎస్సై లవన్‌కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ వివరించారు.

రుణమాఫీపై మంత్రిని కలిసిన టెస్కాబ్ అధ్యక్షుడు

హనుమకొండ చౌరస్తా, జూన్ 21 : రాష్ట్ర సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టెస్కాబ్ అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు, ఉపాధ్యక్షుడు కొత్తకుర్మ సత్తయ్య, పాలకవర్గ సభ్యులు శుక్రవారం కలిసి రైతు రుణ మాఫీ గురించి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో రుణం తీసుకున్న 7,74,833 రైతుల వివరాలను అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

'అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి'

హనుమకొండ చౌరస్తా, జూన్ 21 : జిల్లాలో అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలను మూసివేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్(బీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో డీఈవో అబ్దుల్లా హైకి వినతిపత్రం అందజేశారు. బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి, జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, జీవన్, మహేందర్ ఉన్నారు.

దళిత బంధుతోనే దళితుల జీవితాల్లో వెలుగులు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేటలో టెంట్ హౌస్ రెండో వార్షికోత్సవంలో కేక్ కట్ చేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, జూన్ 21 : బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధుతో దళిత కుటుంబాల్లో వెలుగులు వచ్చాయని జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట బాపూజీనగర్‌లో దళిత బంధు లబ్ధిదారుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్‌కు చెందిన సిద్దు టెంట్‌హౌస్ రెండో వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత బంధు కార్యక్రమంతో ఎంతో మంది దళితులకు ఉపాధి కల్పించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగ్, చెన్నం మధు, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నాయకులు నార్లగిరి రమేశ్, కాటాపురం రాజు, హుస్సేన్, సుంచు అశోక్, నహీం జుబేర్, సోనీ, సర్వర్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

యూనివర్సిటీ పీజీ కాలేజీలో స్వచ్ఛభారత్

హనుమకొండ చౌరస్తా, జూన్ 21 : సుబేదారి యూనివర్సిటీ పీజీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన చెత్తను తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నిరంజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రవీందర్, రాజు, రమాదేవి, వీరేందర్, దేవోజీనాయక్, భాగ్యమ్మ, సరిత, కిరణ్, లక్ష్మీనారాయణ, రాజేంద్రప్రసాద్, శంకర్, వినోద, రజిని, సరిత, విజయ్, నరేందర్ పాల్గొన్నారు.

ఎల్బీ కాలేజీలో పొల్టీ డే వేడుకలు

హనుమకొండ చౌరస్తా, జూన్ 21 : లాల్‌బహుదూర్ కాలేజీలో శుక్రవారం పొల్టీ డే వేడుకలు నిర్వహించారు. యానిమల్ హెల్త్‌కేర్ రీజినల్ బిజినెస్ మేనేజర్ ఎండీ సిరాజుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ.. భవిష్యత్తులో పౌల్ట్రీరంగం ఎంతో ఎదుగుతుందని, ఈ కోర్సు తీసుకున్న విద్యార్థులు చాలా అదృష్టవంతులన్నారు. పరీక్షలో ఉత్తీర్ణులైన 21 మంది పౌల్ట్రీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున స్కాలర్‌షిప్ చెక్కులను అందజేసినట్లు ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. ఎర్న్ వైల్ యూ లర్న్ ప్రాజెక్టులో పాల్గొన్న 22 మందికి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్‌రెడ్డి, డిగ్రీ కోఆర్డినేటర్ రాఘవేందర్, పౌల్ట్రీ విభాగాధిపతి విజయ్‌కుమార్, సుజాత, సుచిత్ర పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

- కలెక్టర్ ప్రావీణ్య
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

వరంగల్ : ఆసనాలు వేస్తున్న ఎమ్మెల్యేలు, కలెక్టర్ ప్రావీణ్య తదితరులు

హనుమకొండ, జూన్ 21 : యోగాతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారదా దేవి, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, ఆయుష్ ఆర్డీడీ రవి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యోగాను జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని, రోజూ యోగా చేస్తే రోగాలు రావని చెప్పారు. యోగా విశిష్టతను ప్రపంచ దేశాలు గుర్తించాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, జీవనశైలిలో భాగం చేసుకునేలా వారిని ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎంసీ మెంబర్ ఈవీ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నిట్, కేయూలో..

హనుమకొండ చౌరస్తా/ దామెర/ భీమదేవరపల్లి/పరకాల/ఆత్మకూరు/ వరంగల్/ కాజీపేట : నిట్‌లోని ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్‌లో నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో 100 మందికిపైగా అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కేయూలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన 'యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ' కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, దూరవిద్యా కేంద్రం సంచాలకులు రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి వెంకయ్య, యోగా సెంటర్ సంచాలకులు జ్యోతి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఏటీబీటీ ప్రసాద్, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ రణధీర్‌రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేశ్, బండారి అష్టాంగ యోగా సేవా సమితి నిర్వాహకులు మొగిలయ్య పాల్గొన్నారు. అలాగే, దామెర మండలంలోని ఈరాయి చెరువు, పులుకూర్తి, ఓగులాపురం, ఊరుగొండ, కోగిల్వాయి గ్రామాల్లో ఈజీఎస్ కూలీలు ఆసనాలు వేశారు. ఏపీవో శారద, జీపీ కార్యదర్శి నరేశ్, హెచ్ఎం రాజేశ్‌కుమార్, టీఏ సురేందర్ పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ రహమాన్, వైద్యాధికారి రుబీనా, సిబ్బంది రవీందర్‌రెడ్డి, విమల, కేఎల్ఎన్ స్వామి, సుధీర్, యాకూబ్ యోగాసనాలు వేశారు. పతంజలి ఆధ్వర్యంలో యోగా గురువు కొల్లూరి రాజేశ్వర్ రావు పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో యోగా డే నిర్వహించగా ప్రధాన న్యాయమూర్తి శాలినీ లింగం పాల్గొన్నారు. సక్సెస్ స్కూల్‌లో అడిషనల్ పీడీ శ్రీనివాసరావు, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ హాజరయ్యారు. ఆత్మకూరు మండలం అక్కంపేట, అగ్రంపహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పంచాయతీ అధికారి చేతన్‌కుమార్‌రెడ్డి, హెచ్ఎంలు కందకట్ల ప్రభాకర్ యోగా చేశారు. వరంగల్ దీనదయాళ్‌నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, నాయకులు కొలను సంతోష్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, రాజిరెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీకాంత్, సతీశ్, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్, హరీశ్, తిరుపతి, రమేశ్ యోగాసనాలు వేశారు. కాజీపేట ఫాతిమానగర్‌లోని సెయింట్ గాబ్రియల్స్ పాఠశాల మైదానంలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ ఆంథోని పొలిశెట్టి, ప్రైమరీ పాఠశాల ప్రిన్సిపాల్ స్లీవారెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్ రఘునాథ్ పాల్గొన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తులు, యోగా మాస్టర్ జితేందర్ వివిధ ఆసనాలను ప్రదర్శించారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల ప్రెసిడెంట్లు జీవన్ గౌడ్, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్

హనుమకొండ, జూన్ 21 : హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రతి నాలుగో శనివారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి మధురిమ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులు తమ సమస్యలపై వినతులు అందజేయాలని ఆమె పేర్కొన్నారు.

రేపు హ్యూమన్ రైట్స్‌పై అవగాహన సదస్సు

హనుమకొండ చౌరస్తా, జూన్ 21 : జాతీయ హ్యూమన్ రైట్స్ అవగాహన సదస్సు ఈ నెల 23న హనుమకొండలోని ఆదర్శ లా కాలేజీలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పోలెపాక మధు తెలిపారు. వరంగల్, హనుమకొండ టీం మెంబర్స్ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు

ఐనవోలు, జూన్ 21 : పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండలంలోని ఒంటిమామిడిపల్లి జడ్పీ పాఠశాలలో ఎమ్మెల్సీ సీడీపీ నిధులు రూ.18 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. హెచ్ఎం ప్రతాప్ రత్నకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ పాఠశాలను తల్లిదండ్రులు, ప్రభుత్వం సహకారంతో నడుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఈ పాఠశాల ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతున్నదని, ఇందులో ప్రభుత్వ ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు నిధిని సమీకరించుకొని స